జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 13-3-2025 www.prajajyothinews.com పేజీలు : 10



## కలకోవ వాసికి గ్రూప్ - 2 లో 29వ ర్యాంకు



**మునగాల మార్చి 12 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన గుండు లక్ష్మీనారాయణ వర్మ కు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్ 2 ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 29వ ర్యాంకును సాధించినట్లు తండ్రి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీనారాయణ గతం లో కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఆదాయ పన్ను శాఖలో ఉద్యోగం సాధించి చెన్నైలో విధులు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన, గ్రూప్ -4 పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 21వ ర్యాంకు సాధించి కోదాడ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడన్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన టీజీ పిఎస్సి గ్రూప్-2 ఫలితాలలో లక్ష్మీనారాయణ వర్మ రాష్ట్ర స్థాయిలో 29వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. గతంలో విద్యాభ్యాసం 10వ తరగతి వరకు కోదాడలోని తేజ పాఠశాల లో ఇంటర్మీడియట్ కోదాడలోని కవిత కళాశాల యందు బీటెక్ హైదరాబాదులోని శ్రీనిధి కళాశాలలో విద్యను అభ్యసించినట్లు తెలిపారు. గ్రూప్ 2లో 29వ ర్యాంకు సాధించడం పట్ల తమకు ఎంతగానో ఆనందంగా ఉందన్నారు.

# పనోడిగా చేరి...
# పక్కా స్కెచ్‌తో



# 46 లక్షలు గుంజేశాడు



- రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి ని బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు గుంజుతున్న బావ-బామ్మర్దులు
- తిరిగి మూడు లక్షలు కావాలంటూ బెదిరించడం తో పోలీసులు ఆశ్రయించి న ఉద్యోగి
- నిందితుల అరెస్టు,14 లక్షల నగదు, కారు, 4 తులాల బంగారం స్వాధీనం

**మిర్యాలగూడ, మార్చి 12, (ప్రజాజ్యోతి):** ఈజీ మనీ జల్సా లకు అలవాటు పడి పలు దొంగతనాలకు పాల్పడిన పాత నేరస్తుడు జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కొంతకాలం గ్యాప్ తీసుకుని... పక్కా స్కెచ్ తో ఆటవీ శాఖలో ఉద్యోగ విరమణ చేసిన అధికారి వద్ద పనివాడిగా చేరాడు.... ఆ అధికారి కున్న మద్యం అలవాటు ను తనకు అనుకూలంగా మార్చుకున్నాడు... అధికారి మద్యం మత్తులో ఉండగా....ఓ మహిళకు డబ్బు ఆశ చూపి అధికారితో అసభ్యకర భంగిమల్లో ఫోటోలు, వీడియోలు తీశాడు. ఆపై వాటిని చూపిస్తూ కుటుంబ సభ్యులకుచూపిస్తానంటూ బెదిరిస్తూ గత రెండు సంవత్సరాలుగా ఆ అధికారి నుండి 46 లక్షలు వసూలు చేశాడు. ఈజీగా వస్తున్న డబ్బుతో బంగారంచేయించాలంటూ మరింతగా బెదిరించమని భార్య కూడా నిందితుడిని ప్రోత్సహించింది. తాను చేస్తున్న బ్లాక్మెయిల్ ని బామ్మర్ది కి సైతం నేర్పించి అతడిని ఉసిగొల్పటంతో బావ మార్గంలోనే అతను కూడా అధికారిని బెదిరించి డబ్బులు వసూలు చేయడం మరిగాడు.. పదేపదే లక్షలరూపాయలు గుంజుతుండటం తోపాటు, చంపుతామనిబెదిరిస్తుండటంతో,

మిగతా 4లో...

### రంగుండ్ల తండాను సందర్శించిన
# జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

- ధర్తీ ఆబ జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకంపై అవగాహన
- తండాలో మౌలిక సదుపాయాల కల్పన పై అధికారులకు ఆదేశం

**తిరుమలగిరి (సాగర్), మార్చి 12, (ప్రజాజ్యోతి):** తిరుమలగిరి సాగర్ మండలంలోని రంగుండ్ల తండాను నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు కలిసి ధర్తీ ఆబ జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం పై తండా ప్రజలకు అవగాహన కల్పించారు. వేసవి సమీపిస్తున్న తరుణంలో తండాలలో మౌలిక సదుపాయాలు తాగునీరుపై అధికారులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం కింద పనులు చేపట్టేందు ఉన్న అవకాశాలు, తదితర అంశాలపై ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకంలో భాగంగా గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పనులు చేపట్టడం, కనీస వసతులు ఏర్పాటు చేయడం వంటివి ఆయా శాఖల ద్వారా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా రంగుండ్ల తాండలో జల్ జీవన్ కింద పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా వాన నీటి కట్టడాలను చేపట్టాలని, గ్రామంలో అన్ని ప్రభుత్వ సంస్థల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, 10 హెచ్ పి సోలార్ పంప్ ఏర్పాటు చేయాలని, పబ్లిక్ టాప్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని , ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ నిర్మాణం, లైబ్రరీ, స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఎం ఎస్ ఎం ఈ కింద మిరప పంటకు సంబంధించి ఒక యూనిట్ ను ఏర్పాటు చేయాలని, వ్యక్తిగతంగా చేపలు పట్టుకునేందుకు ఒక ఎకరం స్థలంలో డేమాన్స్ట్రేషన్ బ్లాక్ ఏర్పాటు చేయాలని, ఉద్యాన పంటల కింద సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ వంటివి ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పథకాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ గత సంవత్సరం నవంబర్ 15న లాంఛనంగా ప్రారంభించగా, జిల్లాలో ఈ పథకం అమలులో భాగంగా జిల్లా కలెక్టర్ పైలెట్ పద్ధతిన ముందుగా రంగుండ్ల తాండను ఎంపిక చేసుకొని ఆ గ్రామంలో ఉన్న సౌకర్యాలు, కల్పించాల్సిన మౌలిక వసతులపై అధికారులు, గ్రామస్తులతో సమీక్షించడం జరిగింది. జిల్లా ఇన్చార్జి గిరిజన అభివృద్ధి అధికారి మరియు గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, మండల స్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.



# టిబి రోగులకి ఫుడ్ బాస్కెట్ పంపిణి

**టీ బి రోగులు పోషకాహారం,ఔషధాలు తప్పనిసరిగా తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 12(ప్రజాజ్యోతి):** పోషకాహారం లోపం వల్ల టి బి వస్తుంది కాబట్టి పోషకాలతో కూడిన ఆహారం,మందులు తప్పనిసరిగా ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో డి యమ్ హెచ్ ఓ కోటాచలం తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ టి బి రోగులకి ఫుడ్ బాస్కెట్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీబి రోగుల కొరకు ప్రధాన మంత్రి టి బి ముక్త భారత్ అభియాన్ (పి యమ్ టి బి యమ్ బి ఎ )పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించటం జరిగిందని టీబితో ఇబ్బంది పడే వారు తప్పనిసరిగా 6 నెలల పాటు టాబ్లెట్స్ వాడాలని మధ్యలో టాబ్లెట్స్ వాడకపోతే జబ్బు తగ్గదని సూచించారు. నిక్షయ్ శివిర్ ద్వారా టిబి రోగులకి అవగాహన, స్క్రీనింగ్ చేయుటకుగాను డిసెంబర్ 17 నుండి మార్చి 17 వరకు 100 రోజుల కార్యక్రమం లో భాగంగా జిల్లాలో 155 క్యాంప్ లు నిర్వహించామని,ఇంకా 20 క్యాంప్ లు మార్చి 17 లోపు పూర్తి చేస్తామని తెలిపారు.టి బి రోగులకి సహాయం చేసేందుకు ఫార్మా కంపెనీ లు,ఇండస్ట్రీస్ వారు,స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారికి సహాయం చేసేందుకు నిక్షయ్ మిత్ర గా ఉండాలని తెలిపారు.జిల్లాలో 913 మందికి ప్రస్తుతం చికిత్స జరుగుతుందని అందరికి మార్చి నెలకి ఒక కేజీ కందిపప్పు,అర కేజీ ఆయిల్,కేజీ పల్లీలు,3 కేజీల బియ్యం,30 గుడ్లు తో కూడిన ఫుడ్ బాస్కెట్ ని జిల్లా కలెక్టర్ నిక్షయ్ మిత్ర గా సొంతంగా టి బి రోగులకి పంపిణి చేశారు.ప్రతి ఒక్కరు ఆహారం మంచిగా తీసుకోవాలని,అందరికి టిబి తగ్గి ఆరోగ్యంగా ఉండాలని ఆనందంగా,సంతోషంగా కుటుంబ సభ్యులతో జీవితం గడపాలని ఏదైనా కార్యక్రమం లో మీ గ్రామాలకి వస్తే మిమ్మల్ని కలుస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ డి యమ్ హెచ్ ఓ మనోరమ,ప్రోగ్రాం అధికారిణి నాజియా,పల్మానాలజిస్ట్ వెంకట పాపిరెడ్డి,డాక్టర్ రమ్య,డాక్టర్ హరి ప్రసాద్,ఆశా వర్కర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ప్రక్రియను నిరంతరం కొనసాగించాలి

**సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ప్రత్యేక సిబ్బందిని నియమించాలి**

**సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 12(ప్రజాజ్యోతి):** ప్రభుత్వం భూముల క్రమబద్ధీకరణ కోసం తీసుకొచ్చిన ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియను కట్ ఆఫ్ డేట్ గా కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవా అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు కు హాజరైన అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు తమ యూనియన్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు.ఎల్ఆర్ఎస్ కట్ ఆఫ్ డేటు నిర్ణయించడంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు.ఈ విషయంపై ప్రభుత్వం పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు.అధికారులు మాత్రం మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ ఎస్ డబ్బులు చెల్లిస్తేనే సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రభుత్వం 2020 వరకు రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్లకే ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకోవాలని చెప్పిందన్నారు.2020 సంవత్సరం తర్వాత కూడా అనధికార వెంచర్ల ప్లాట్లను రిజిస్ట్రేషన్లు అయ్యాయని వాటికి కూడా ప్రభుత్వం ఎల్లారెస్కు అవకాశం కల్పించాలని కోరారు.పదివేల రూపాయలు చెల్లించి సంవత్సరాలు గడుస్తున్న ఓపెన్ ప్లాట్లు క్రమబద్ధీకరణ కాకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వం చెరువుకు ఎఫ్టీఎల్ పరిధి 30 మీటర్ల నుండి 200 మీటర్లకు పెంచుతూ తెచ్చిన జీవోను సమీక్షించాలని విజ్ఞప్తి చేశారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో సబ్ రిజిస్టర్ కార్యాలయానికి కేటాయించిన భూమిలో పక్క భవనాన్ని నిర్మించి వసతులు కల్పించడంతోపాటు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్,రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కోశాధికారి పాల సైదులు,మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ల అరెస్ట్

**పాలక వీడు, మార్చి 12(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా పాలకీడు మండల పరిధిలోని మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలంటూ నేడు అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న మాజీ సర్పంచ్ లని పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం .. గతంలో సర్పంచులుగా చేసినటువంటి పనులకు సంబంధించిన బిల్లులను ఇప్పించకపోగా ఇలాంటి అరెస్టులకు పాల్పడడం ఏంటని బిఆర్ఎస్ పాలకీడు మండల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కిష్టిపాటి అంజిరెడ్డి ప్రశ్నించారు.ఇలాంటి కేసులకు మేం భయపడమని మా బిల్లుల కోసం మేము ఎందాకైనా పోరాడుతామని తెలిపారు ఈ సందర్భంగా పాలకీడు మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పంచులు ఉన్నారు.



# ఘనంగా నంద్యాల దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు




**చివ్వెంల మార్చి 12(ప్రజాజ్యోతి):** రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు,న్యాయవాది,నల్గొండ జిల్లా క్రైస్తవ సంఘం గౌరవ సలహాదారులు నంద్యాల దయాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 4 వార్డ్ రామకోటి తండా చార్లెట్ అనాధ పిల్లల ఆశ్రమము నందు క్రైస్తవ రాష్ట్ర నాయకులు బేతేస్తా మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆశ్రమంలో ఉన్న అనాధ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.వారి కొరకు సూర్యాపేట నియోజకవర్గ ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు డాక్టర్ జలగం జేమ్స్,సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమం లో గౌరవ సలహాదారులు రెవ.బొక్క ఏలీయా రాజు,పెన్ పహాడ్ మండల అధ్యక్షులు రెవ.డా.డి. జాన్ ప్రకాష్,సూర్యాపేట రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్,పాస్టర్ రెడ్డి పల్లి ప్రేమ్ సాగర్,నకిరేకంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ -2మహిళ కేటగిరిల్లో మొదటి ర్యాంక్ సాధించిన వినిషా రెడ్డి

**ఫోటో రైటప్ - లక్కిరెడ్డి వినిషారెడ్డి,**

**నిడమనూరు మండలం, రేగులగడ్డ**



**నిడమనూరు, మార్చి 12(ప్రజాజ్యోతి):** టీజీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో నిడమనూరు మండలంలోని రేగులగడ్డ గ్రామానికి చెందిన లక్కిరెడ్డి (చామల) వినిషా రెడ్డి, ఫలితాల్లో 408.7 మార్కులతో 32వ ర్యాంక్ సాధించడంతో మహిళల్లో మొదటి ర్యాంక్ గా నిలిచింది. యాదాద్రి జిల్లాలోని యాదగిరిగుట్టకు చెందిన లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,అరెనా దంపతులకు కుమార్తె వినిషారెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయులు కాగా నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలోని రేగులగడ్డ గ్రామానికి చెందిన చామల దత్తు కుమార్ రెడ్డిని రెండేళ్ల కిందట వివాహం చేసుకుంది. దత్తు కుమార్ రెడ్డి యాదాద్రి పవర్ ప్లాంట్లో లో ఇంజనీర్ గా పనిచేస్తుండగా వినిషారెడ్డి ఇంటి వద్దను ఉంటు చదువుకొని గ్రూప్-2లో మొదటి ర్యాంక్ సాధించింది. 10వ తరగతిలో 9.8 జీపీఏ, ఇంటర్మీడియట్ బీపీసీలో 960 సాధించి బీహెచ్ఎమ్ఎస్ పూర్తి చేసి మొదటి ప్రయత్నంలో ఉద్యోగం సాధించింది. దీంతో తన సొంత గ్రామంలో పాటుగా రేగులగడ్డ గ్రామస్థులు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు స్నేహితులు వినిషారెడ్డిని అభినందించారు.

**ఐఏఎస్ కావాలన్నదే నా లక్ష్యం-వినిషారెడ్డి, నిడమనూరు మండలం,రేగులగడ్డ**

బీహెచ్ఎమ్ఎస్ పూర్తికాగానే పోటీ పరీక్షలపై దృష్టి సారించాను. అమ్మనాన్నల ప్రోత్సాహంతో మూడేళ్లుగా ఇంట్లోనే ఉంటు అవసరమైన సమయంలో యూట్యూబ్లో పాఠశాలను వింటు రోజుకు 14 గంటల వరకు ప్రిపేర్ అయ్యాను. సీడీపీఓ పరీక్షల్లో కూడా టాపర్ గా నిలిచాను. గ్రూప్-1లో కూడా మంచి మార్కులు సాధించాను. మొదటి ప్రయత్నంలో గ్రూప్-2లో మహిళల్లో మొదటి ర్యాంక్ రావడం సంతోషంగా ఉంది. ఐఏఎస్ కావాలన్నదే నా లక్ష్యం సివిల్స్ కు సిద్ధమవుతున్నాను.

# ప్రణయ్ తీర్పు కుల దురహంకారులకు కనువిప్పు కలగాలి

**- నల్గొండ జిల్లా కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం**

**- కుల దురహంకారులకు కనువిప్పు కలగాలి... - కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి...**



**మునగాల మార్చి 12 (ప్రజా జ్యోతి):**
మిర్యాలగూడలో 2018 సంవత్సరంలో కులాంతర వివాహం చేసుకున్నందుకు హత్యగావించబడ్డ ప్రణయ్ హత్య కేసు తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు ఈరోజు మునగాల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని న్యాయం గెలిచిందని అన్నారు. అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే పేరిట పెరుమాళ్ళ ప్రణయ్ అనే దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయలు ఇచ్చి హత్యగావింపజేశారని అన్నారు.మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరిశిక్షతోపాటు మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించి ఇచ్చిన తీర్పును కేవీపీస్ సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు.ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృత బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు కోరారు రాష్ట్రంలో 128 కుల దృహంకార హత్యలు జరిగాయన్నారు నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన చోట జరిగిన కుల దురహంకారులకు కనువిప్పు కలగాలన్నారు.కుల దురహంకారులను పౌర సమాజం ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలన్నారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చూడాలని ఆయన కోరారు. ఇటీవల సూర్యాపేట జిల్లా కేంద్రంలో వడ్లకొండ కృష్ణ అలియాస్ మాలబంటి ఇదే తరహాలో హత్య చేశారని అన్నారు.కృష్ణను హత్య చేసిన నిందితులకు ప్రణయ్ హత్య కేసు తీర్పు లాగానే ఫాస్ట్ ట్రాక్కోర్టు ద్వారా విచారణ జరిపి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కుల వివక్షత, అంటరానితనంపై గ్రామాలలో అధికారులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటి ఆధునిక యుగంలో ఇంకా కులం పేరుతో దాడులు దౌర్జన్యాలు హత్యలు జరగడం సిగ్గుచేటని తెలిపారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు,మండల నాయకులు సోమపంగు నర్సయ్య,సూర్యతేజ తదితరులు పాల్గొన్నారు.

# కె.వి సేవలు చిరస్మరణీయం...

**హాలియా,మార్చి12(ప్రజా జ్యోతి)**
మాజీ ఏపీపీఎస్సీ సభ్యులు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి రాజకీయ గురువు కె.వి సత్యనారాయణ సేవలు చిరస్మరణీయమని హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి డిసిసి కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్ అన్నారు.బుధవారం కె.వి సత్యనారాయణ 5వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయాల్లో అపరచాణక్యుడుగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసే నాటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు కు సలహాలు అందిస్తూ పాలనలో అనేక సంస్కరణలు చేసిన మహానీయుడని వారి సేవలను కొనియాడారు.నివాళులర్పించిన వారిలో మిట్టపల్లి వాసులు,మాజీ కౌన్సిలర్లు పిల్లి ఆంజనేయులు, అన్నెపాక శ్రీనివాస్,ప్రసాద్ నాయక్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, కుటుంబ సభ్యులు,చెరుకూరి సుబ్రహ్మణ్యం,చెరుకూరి కిరణ్



కుమార్,రామాలయం అధ్యక్షులు మేడేపల్లి మోహన్ రావు,చెన్నయ్య అశోక్ కుమార్,శ్రీనివాస్,కోటపాటి మధు,ఉన్నం శ్రీనుబాబు,మైబెల్లి, వెంకటేశ్వర్లు,నగేష్,మధు,సుధాకర్ రెడ్డి,ఆంజ నేయులు, సురేందర్, జగన్,కొండల్, దుర్గారావు,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ ఏకశిల చలిదోన లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలు

**నాంపల్లి,మార్చి,12(ప్రజాజ్యోతి):**
మండలంలోని తుంగపాటి గౌరారం పర్వత శిఖరంపై వెలసిన శ్రీ ఏకశిల చలిదోన లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్స వాలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ భక్తులు భక్తి శ్రద్ధలతో యజ్ఞ హెూమాలు నిర్వహించి, దేవుని ఆశీర్వాదాలు పొందారు. స్వామి వారికి కట్న కానుకలు సమర్పించారు. అనంతరం పెద్దలు, చిన్నారులు కలిసి జై లక్ష్మీనరసింహస్వామి అంటూ తాళ్లతో రథోత్సవం లాగారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించ డానికి చుట్టుపక్కల ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధి కారి జె. జయరామయ్య, దేవాలయ కమిటీ చైర్మన్ వట్టికోటి రవి, స్థానిక మాజీ సర్పంచి కొమ్ము బిక్షం, మాజీ ఉపసర్పంచులు ముమ్మడి కృష్ణారెడ్డి, చిలుకూరి బిక్షం మరియు వట్టికోటి నరేష్, స్థానికులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకోవాలి

**ప్రధానోపాధ్యాయురాలు కొణతం సుజాత వెంకట్ రెడ్డి**



**గరిడేపల్లి,మార్చి 12(ప్రజా జ్యోతి):**
విద్యార్థులు చిన్నతనం నుండి తమ లక్ష్యాన్ని ఎంచుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు కొనతం సుజాత వెంకట్ రెడ్డి రెడ్డి అన్నారు.బుధవారం గరిడే పల్లి చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృషి,పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ ఉండదని ప్రధానోపాధ్యాయులు సుజాత విద్యార్థులకు సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతులు ఏర్పాటు

**పారిశ్రామిక వేత్త తీగల నర్సిరెడ్డి సహకారంతో**



**పాలక వీడు, మార్చి 12(ప్రజా జ్యోతి):**
డిజిటల్ క్లాస్ రూమ్లను ప్రారంభించిన తీగల నర్సిరెడ్డి. బుధవారం రోజు ఎల్లాపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు, పారిశ్రామికవేత్త తీగల నర్సిరెడ్డి,పద్మా రెడ్డి దంపతులు 1,50,000 రూపాయల విలువగల డిజిటల్ క్లాస్ రూమ్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలకు ఎటువంటి సహాయం చేయడానికి అయినా నేను ఎప్పుడూ సిద్ధమే అని పేద విద్యార్థులు గొప్పగా చదువుకొని భావి భారత పౌరులుగా ఎదిగి మన ఉన్న ఊరికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలకు ఇంత చక్కని కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన తీగల నర్సిరెడ్డి ని గ్రామంలోని యువత సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో మండల ఎంఈఓ ఇంజమురి కాటయ్య, పాఠశాల ప్రిన్సిపల్ ఇసుఫ్, ధర్మ గారు వెంకట్ రెడ్డి, శ్రీలత, పెరుమళ్ళ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ అంగన్వాడీ టీచర్ గిరెడ్డి పద్మకు అధనపు కలెక్టర్ చే సత్కారం

**రాజాపేట, మార్చి 12 (ప్రజా జ్యోతి)**



రాజాపేట మండలం నమిల అంగన్వాడి టీచర్ గిరెడ్డి పద్మను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ అంగన్వాడి టీచర్ గా ఎంపిక చేయగా బుధవారం అదనపు జిల్లా కలెక్టర్ గంగాధర్ చేతుల మీదుగా సత్కారం పొందారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో గిరెడ్డి పద్మను శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గంగాధర్, పిడి నరసింహారావు, సిడిపిఓ స్వరాజ్యం, సూపర్వైజర్ రమణ, తోటి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పనోడుగా చేరి....పక్కా స్కెచ్‌తో... (మొదటిపేజీ తరువాయి)

విసిగిపోయిన అధికారి విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పి బావురుమన్నాడు. వారు పోలీసులనుఆశ్రయించడంతో నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నగదు, బంగారం,కారు స్వాధీనం చేసుకున్న సంఘటన బుధవారం మిర్యాలగూడ లో వెలుగు చూసింది. పట్టణంలోని పోలీస్ సబ్ డివిజనల్ కార్యాలయంలో డిఎస్పి కె. రాజశేఖర్ రాజు కేసు వివరాలను వెల్లడిం చారు. తిరుమలగిరి మండలం గట్టుమీద తండాకు చెందిన అంగోత్ గణేష్ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లలో కాపర్ వైర్ ను దొంగిలించే దొంగ ఇతని పై పలు పోలీస్ స్టేషన్లో ఆరు కేసులు నమోదయ్యాయి. త్రిపురారం మండలం రాగడప బీట్ లో అటవీ శాఖలో సెక్షన్ ఆఫీసర్ గా పనిచేసే బాధిత అధికారి ని పరిచయం చేసుకున్న నిందితుడు. అదును కోసం ఎదురు చూశాడు. 2022 సంవత్సరం జూన్ 11 వ తేదీన న ఇరువురూ సూర్యాపేట వెళ్లగా, అక్కడ ఇద్దరు కలిసి మద్యం సేవించారు. అధికారి పూర్తి మత్తులోకి వెళ్లిన తర్వాత డబ్బులు ఆశ చూపి ఓ మహిళను తీసుకువచ్చి, ఇద్దరిని అసభ్యకర రీతిలోఫోటోలు వీడియోలు తీసి దగ్గర పెట్టుకున్నాడు. అనంతరం వాటిని చూపుతూ కుటుంబ సభ్యులకు తెలుపుతానంటూ బ్లాక్ మెయిల్ చేస్తూ అతని నుండి డబ్బులు గుంజటం మొదలుపెట్టాడు. డబ్బులు వడ్డీకి తీసుకున్నట్లుగా 19 ప్రామిసరి నోట్ల మీద అధి కారి సంతకాలు తీసుకొని వాటిని బాధితుడికూతురు అల్లుడికి చూపిస్తూ 46 లక్షలు లాక్కున్నాడు. అప్పనంగా వస్తున్న డబ్బులపై నిందితుడు గణేష్ భార్య ప్రమీల ఆరా తీయడంతో భర్త నిర్వాకం బయటపడగా, మందలిం చాల్సింది పోయి, మరింత డబ్బులు గుంజాలని తనకు బంగారం చేయిం చాలని భర్తను ప్రోత్సహిం చింది. తన తమ్ముడైన తిరుమలగిరి సాగర్ మండలం ఎల్లాపురం తండాకు చెందిన కుర్ర శంకర్ కు విషయం చెవిలో వేయడంతో బావ దగ్గర నుండి వీడియోలు ఫోటోలు తీసుకున్న అతనూ సదరు అధికారిని బెదిరిస్తూ రెండు లక్షల 55 వేలు వసూలు చేశాడు. బ్లాక్మెయిల్ చేసి తీసుకున్న డబ్బులతో ఎర్టిగా కారు, బంగారం, విలువైన ఫోన్లు కొని నిందితులు జల్సాలు చేశారు. తిరిగి ఈ సంవత్సరం ఫిబ్రవరిలో మరో మూడు లక్షల ఇవ్వాలంటూ, డబ్బులు ఇవ్వకపోతేచంపుతామంటూ బెదిరించడంతో విసిగిపోయిన సదరు అధికారి విషయాన్ని తన కుటుంబ సభ్యులకు తెలపడంతో మిర్యాల గూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కాగా బుధవారం హనుమాన్ పేట ఫ్లైఓవర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి పారిపోతున్న నిందితులను పట్టుకొని వారి వద్ద నుండి 14 లక్షల నగదు, కారు, నాలుగు తులాల బంగారం, సెల్ ఫోన్, పది ఒరిజినల్ ప్రామిసరీ నోట్లు , 9 జిరాక్స్ ప్రామిసరీ నోట్లను స్వాధీనం చేసుకొన్నట్లు డి.ఎస్.పి తెలిపారు. వరుసగా నేరాలకు పాల్పడుతున్నందున త్వరలో గణేష్ పై రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరుగు తుందన్నారు. కేసును చేదించిన టూటౌన్ సిఐ పి. నాగార్జున, ఎస్సైలు డి. హరీష్ రెడ్డి, బి. రాంబాబు, కానిస్టేబుల్ పి.బాలకృష్ణ, కే.కళ్యాణ్, ఎండి అక్బర్ బాషా, ఎం.రామకృష్ణ లను ప్రత్యేకంగాఅభినందించారు.

## సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం బాధ్యతల స్వీకారం

**రైతులు ఎదుర్కొనే ప్రతి సమస్యను పరిష్కరిస్తాం**

**సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 12(ప్రజాజ్యోతి):**రైతులు ఎదుర్కొనే ప్రతి సమస్యను పరిష్కరిస్తామని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.బుధవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం బాధ్యతలు స్వీకరించింది.మార్కెట్ చైర్మన్‌గా కొప్పుల వేణారెడ్డి,వైస్ చైర్మన్‌గా గట్టు శ్రీనివాస్,సభ్యులుగా ధరావత్ వీరన్న నాయక్,దాసరి తిరుమలరావు,నకిరేకంటి బాలకృష్ణ, పి.వెంకన్న,గొపగాని పెదవెంకన్న,ఎం.దామోదర్‌రెడ్డి,ఏ.కేశవులు,గోగుల పద్మ,చిన్నోజు నరసింహాచారి,షేక్ అబ్దుల్ కరీం,ఉప్పల సత్యనారాయణ, మాద్గుల నవీన్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు.అనంతరం మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని,రైతులందరికీ అందుబాటులో ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేయనున్నట్లు చెప్పారు.ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు.త్వరలో సూర్యాపేట మార్కెట్లో అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.అలాగే మార్కెట్ లో పెద్ద ఎత్తున అభినందన సభ కూడా నిర్వహిస్తామని తెలిపారు. సీనియర్ నాయకులు అనుభవం కలిగిన వారితోనే మార్కెట్ పాలకవర్గం ఏర్పడిందని మార్కెట్ పాలకవర్గ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వర్ రావు,ఎంపీ రఘువీర్ రెడ్డిలతో పాటు పెద్దలు కుందూరు జానారెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మార్కెట్ కు చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులు గజమాలతో సత్కరించి అభిమానం చాటుకున్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవవేడుకలు



**మునగాల మార్చి 12 ప్రజా జ్యోతి):-** మునగాల మండలం, తాడ్వాయి తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు మంగళవారం నాడు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా అలరించారు..ఉపాధ్యాయులు గా బి. హరిది విజ,జి. ఉమా మహేశ్వర్, బి. నాగచైతన్య, బి. హర్షిత, బి. శివాని, బి. సాయి దివ్య, బి. భాను ప్రసాద్, బి. విష్ణు ప్రియ, బి. మనోహర్, బి.సాయి మనీషా,..లు తమ పాత్రలను పోషించారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్. నెమ్మాది ఉపేందర్, ఉపాధ్యాయురాలు అమరగాని సరిత, అంగన్వాడీ టీచర్ మాలోత్ రాణి, అంగన్వాడీ ఆయా గుగులోత్ తులసి, మధ్యాహ్న భోజన ఏజెన్సీ మాలోత్ జ్యోతి, హెల్త్ వర్కర్ మాలోత్ భీముడు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు..

నమిల చెరువు నుండి అక్రమంగా

## ఇటుక బట్టీలకు మట్టి తరలింపు



**రాజాపేట, మార్చి 12 (ప్రజాజ్యోతి)**

రాజాపేట మండలం నమిల గ్రామ పరిధిలోని చెరువు నుండి ఇటుక బట్టిలకు అక్రమంగా మట్టి తరలి వెళ్తుందని చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. బుధవారం చెరువు లోని ప్రదేశాన్ని నమిల గ్రామ పెద్దలు, రైతులు మాజీ ఎంపీటీసీ మేక రాజిరెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, మాయ కోటి రాజు, పందుగ పెద్దలు, నీళ శేఖర్, మార్కశివకుమార్ బృందం సందర్శించారు. అక్రమంగా మట్టి తరలింపు గత కొన్ని రోజులుగా సాగుతున్నట్లు వారు చెప్పారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా మాజీ ఏఎంసీ చైర్మన్ జన్మదిన వేడుకలు

**చిట్యాల మార్చి 12 (ప్రజా జ్యోతి)**



చిట్యాల మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాంటం వెంకటేశం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెలిమినేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అంతటి వెంకటేష్, దేశబోయిన మల్లేష్, అంశాల శ్రవణ్ కుమార్, గోలి నరేష్, గోలి సురేష్,బైకానిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో చదవాలి

**పాలక వీడు, మార్చి 12(ప్రజాజ్యోతి):**



విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని పాలకీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య అన్నారు. పాలకవీడు పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు నర్సింగ్ నరేష్ పదవ తరగతి విద్యార్థులకు బుధవారం పరీక్షా సామాగ్రిని అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి , పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో విద్యార్థులు వారు అనుకున్న రంగంలో రాణించాలని ఆకాంక్షించారు . అనంతరం ఉపాధ్యాయుడు నరేష్ ను ఎంఈఓ కాటయ్య అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపేందర్ ,స్వప్న, శ్రీనివాస్ రెడ్డి, సైదులు, నాగేశ్వరరావు, సుభాషిని, రెహమతున్నీసా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలియని లింకులు ఓపెన్ చేయొద్దు

## - ఎఫ్ఎల్ సి. జగదీష్, రాజశేఖర్ రెడ్డి



గరిడేపల్లి,మార్చి 12(ప్రజా జ్యోతి):ఆఫర్ల పేరుతో ఆన్లైన్లో వచ్చే తెలియని లింక్లని ఓపెన్ చేసి మోసపోవద్దని ఎఫ్ఎల్ సి జగదీష్,రాజశేఖర్ రెడ్డి సూచించారు.గరిడేపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో డిజిటల్ లావాదేవిలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిచిత లింక్లు కలిగి ఉన్న ఎస్ఎంఎస్, ఈమెయిల్ని వెంటనే డిలిట్ చేయాలన్నారు.ఆర్థిక వివరాల ధ్రువీకరణ కోరే వెబ్సైట్లు నిర్ధారించుకోవాలన్నారు. వ్యక్తిగత వివరాలని లేదా బ్యాంకు సమాచారాన్ని సోషల్ మీడియాలో పంచుకోవద్దని సూచించారు.తెలియని లింక్లను క్లిక్ చేయడంతో మీ బ్యాంకు ఖాతా ఖాళీ అవుతుందన్నారు.డబ్బులు అడిగే అపరిచత వ్యక్తుల కాల్స్,ఈ మెయిల్లకి సమాధానం ఇవ్వొద్దన్నారు. పెద్ద మొత్తంలో రాబడుల ఆశ చూపేవారి వెబ్సైట్స్ యాప్ ల వివరాలని తనిఖీ చేసుకోవాలన్నారు.క్యూఆర్ కోడ్ ఉపయోగించి చెల్లింపులు చేసే సమయంలో స్క్రీన్పై పేరు సరి చూసుకోలన్నారు.ఈ కార్యక్రమంలో గరిడేపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్,ఫీల్డ్ ఆఫీసర్ సాయినాథ్, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల బాగుకోసం భార్య జ్ఞాపకార్థం భారీ విరాళం

## దాత కంచనపల్లి లక్ష్మీనారాయణను సన్మానించిన గ్రామస్తులు, ఉపాధ్యాయులు



మిర్యాలగూడ, మార్చి 12,( ప్రజాజ్యోతి ): తాను పుట్టిన ఊరిలోని సర్కార్ బడిలో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పించేందుకు చనిపోయినతనభార్యజ్ఞాపకార్థంగాభారీవిరాళం అందజేశారు. మిర్యాలగూడమండలంలో చిల్లాపురం గ్రామానికి చెందినకంచనపల్లిలక్ష్మీనారాయణ. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్ లు , ఆర్వో వాటర్ ప్లాంట్, తదితర సౌకర్యాల ఏర్పాటు కోసం చనిపోయిన తన భార్య సత్య కళ జ్ఞాపకార్థం మూడు లక్షల 21వేల రూపాయల భారీ విరాళం పాఠశాలకు ప్రకటించారు. తండ్రి కోరికపై ఆయన కుమారులు మురళీకృష్ణ శ్రీధర్ లు పాఠశాలకు విరాళం అందజేశారు. ప్రభుత్వ పాఠశాల బాగు కోసం పెద్ద ఎత్తున విరాళం అందజేసినలక్ష్మీనారాయణను గ్రామస్తులు ఉపాధ్యాయులు అభినందించారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇదే గ్రామానికి చెందిన మహబూబ్ నగర్ జిల్లాలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న పులిజాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం లక్ష్మీనారాయణ ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమన్నారు. ఇదే రీతిలో ప్రభుత్వ బడి బాగు కోసం ప్రతి ఒక్కరు శక్తి కొలది సహాయ సహకారాలు అందజేయా లని కోరారు. ఈ కార్యక్ర మంలో మండల విద్యాశా ఖ అధికారి బాలునాయక్, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, కందుల వెంకట్ రెడ్డి, ఏ ఏపీ చైర్మన్ మౌనిక, సాతునూరి వెంకటేశ్వర్లు, అనుముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ రేణు బాబు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రాజు, అంబటి శ్రీనివాస్, ఆశాలత,పావని తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

## -చదువుతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు -ఫౌండేషన్ అధినేత గంజి శివ



హుజూర్ నగర్, మార్చి 12 (ప్రజా జ్యోతి): పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బుధవారం గంజి చంద్రమౌళి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు ఫౌండేషన్ అధినేత గంజి శివ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులు క్రమశిక్షణతో ఏకాగ్రతతో సన్నద్ధం కావాలని కోరారు. దాతలు అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జాయింట్ సెక్రటరీ ఎండి అజీజ్ పాషా, ఎండిఆర్ స్కూల్ ప్రిన్సిపల్ నలబోలు భూపాల్ రెడ్డి , పట్టణ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య, మేదరమెట్ల సుబ్బారావు, కర్న వెంకటేశ్వర్లు, బొడ్డు గోవిందరావు, ముషం సత్యనారాయణ, కొండ లింగారావు, పుప్పాల రవికుమార్, బెలిగిని హరీష్, యల్లయ్య, దేవరం వెంకటరెడ్డి, సోమేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు



చిట్యాల మార్చి 12 ప్రజా జ్యోతి:చిట్యాల మండలం గుండ్రాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 54వ జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా దొడ్ల డైరీ వారు విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ .వెంకట్ రెడ్డి, దొడ్ల డైరీ ప్రతినిధులు ఎన్. సత్యనారాయణ, కే. ఫణీంద్ర, రాము, ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాసులు, పి. వెంకట్ రావు, అఫ్జల్ షరీఫ్, వి.పద్మ, జి. రామ్ రెడ్డి,ఎస్.వెంకటరమణ, పి రేణుక పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ల ముందస్తు అరెస్టు




గరిడేపల్లి,మార్చి 12(ప్రజా జ్యోతి): మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండబుధవారం గరిడేపల్లి పోలీసులు మాజీ సర్పంచ్ లను ముందస్తు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ తమకు రావలసిన బిల్లులో ఎన్నికలలోపు చెల్లించాలని డిమాండ్ చేశారు.లక్షల రూపాయలు వెచ్చించి గ్రామాల అభివృద్ధికి కృషి చేశామన్నారు సర్పంచుల పదవీకాలం ముగిసి సంవత్సర కాలం దాటిందన్నారు.అయినా ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించలేదన్నారు.రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు.ఈ అరెస్టు నీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మాజీ సర్పంచ్ లు వీరారెడ్డి శంభిరెడ్డి కీత రామారావు,త్రిపురం సీతా రాంరెడ్డి,గాలి రామకృష్ణ యాదవ్,నాగిరెడ్డి,సుధీర్, భాస్కర్,అరవింద్ రెడ్డి తదితరులను పోలీసులు అరెస్టు చేశారు.

# ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం



తుంగతుర్తి, మార్చి 12, (ప్రజా జ్యోతి):ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఉదయం 5 గంటల సమయంలో పెట్రోలింగ్ డ్యూటీ చేస్తున్న స్టేషన్ సిబ్బందికి వెలుగుపల్లి కి చెందిన రెండు ట్రాక్టర్లు ఎలాంటి అనుమతి పేపర్లు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తూ పట్టుబడినట్లు తెలిపారు.ట్రాలీలో ఇసుక నింపబడి ఉన్న ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా అక్రమంగా ఇసుకను తరలించినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# మాజీ సర్పంచుల బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**మాజీ సర్పంచ్లను అరెస్టు చేయడం అప్రజాస్వామికం**

**మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్**



**తుంగతుర్తి,మార్చి12,(ప్రజా జ్యోతి:**గ్రామపంచాయతీ మాజీ సర్పంచుల కలిసి ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వాలని హైద్రాబాద్ కు వస్తుంటే సర్పంచులను ప్రభుత్వం అడ్డుకోవడం,అక్రమంగా నిర్బంధించడం అప్రజాస్వామికమని మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ గోడు చెప్పుకునేందుకు హైదరాబాద్ వస్తున్న మాజీ సర్పంచ్లను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చి 15 నెలలైనా ?1,50,000 కోట్ల అప్పుచేసి గ్రామపంచాయతీలకు సర్పంచ్లకు పైసా కూడా ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో అసమర్థ పాలన కొనసాగుతుందని ప్రజాపాలనలో ప్రశ్నిస్తే అరెస్టులు చేయడమే అనే ధోరణి కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తోందని అన్నారు. ప్రజాపాలన అంటే ఉరికి సేవ చేసిన సర్పంచులను అరెస్టులు చేయడమేనా? అని ప్రశ్నించారు. చిన్న కాంట్రాక్టర్లకు చెల్లించేందుకు డబ్బులు ఉండవు..పెద్ద పెద్ద బడా కాంట్రాక్టులకు కమిషన్ ల కోసం బిల్లులు చెల్లించేందుకు డబ్బులు ఎక్కడివని అన్నారు. బిల్లులు చెల్లింపు చేయకుండా సర్పంచ్ లను ప్రభుత్వం వేధిస్తోంది, అని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మాజీ సర్పంచ్ ల బకాయిలు వెంటనే విడుదల చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# న్యాయవాదుల రక్షణకై సమగ్ర చట్టాన్ని రూపొందించాలి

**-బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్ల పెళ్లి సత్యనారాయణ**



**తుంగతుర్తి, మార్చ్ 12, (ప్రజా జ్యోతి):**న్యాయవాదులపై జరిగే దాడులు అరికట్టేందుకు న్యాయవాదుల రక్షణ కోసం చట్టాన్ని సమగ్రంగా రూపొందించి అమలు చేయాలని తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్ల పెళ్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రం తుంగతుర్తిలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ముఖ్యుల సమావేశం బానోతు ప్రతాప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని సమగ్రంగా రూపొందించి అమలుపరచాలని, కోరారు. న్యాయవాదులపై దాడి జరిగిన వెంటనే సంబంధిత బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకునేలా చట్టాన్ని రూపొందించాలని కోరారు. జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ పెంచాలని కోరారు. సూర్యాపేట జిల్లా ఐఏఎల్ అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్ గారు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కోర్టులకు త్వరితగతిన సొంత భవనాలు,స్టాఫ్ తో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొగిటి మురళి, జాయింట్ సెక్రెటరీ బానోతు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పరిమితికి మించి ప్రయాణికుల్ని ఎక్కిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఇన్సూరెన్స్, లైసెన్స్ తప్పనిసరి**



**మునగాల మార్చి 12 (ప్రజా జ్యోతి):-**ఆటోచోదకులు పరిమితి మించి కూలీలను ఆటోలో తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. పరిమితికి మించి కూలీలను తరలిస్తున్న 5 ఆటోలను మండల కేంద్ర శివారులో పట్టుకొని బుధవారం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆటోలకు నిబంధనల ప్రకారం ఫైన్స్ విధించారు. అనంతరం ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి., ప్రొఫెషన్ ఎస్ఐ గోపాల్ రెడ్డితో కలిసి ఆటో డ్రైవర్లకు కూలీలకు అవగాహన కల్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటోచోదకులు డ్రైవింగ్ సీట్ కిరువైపులా కూలీలను కూర్చోబెట్టుకోవటం గాని, పరిమితికి మించి కూలీలు ఎక్కించుకున్న చర్యలు తప్ప వన్నారు ఆటో చోదకుడు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఆటోకు ఆర్ సి,,, పొల్యూషన్ క్లియరెన్స్ ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కానిస్టేబుల్ శివ కోటేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బడ్జెట్లో బీసీలకు నిధులు కేటాయించాలి

**బీసీలకు రాజీవ్ యువ వికాసం పథకం**

**కింద మూడు లక్షలు కాదు పది లక్షలుఇవ్వాలి**

**- బిసి నేత లింగంగౌడ్ డిమాండ్**



**మిర్యాలగూడ, మార్చి 12,( ప్రజాజ్యోతి ):**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి అసెంబ్లీ సమావే శాల్లోనే బీసీల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెడతామని,బీసీల సంక్షేమానికి ప్రతి ఆర్థిక సంవత్సరం 20 వేల కోట్ల నిధులు కేటాయిస్తామని, అధికారంలోకి రాకమందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో స్పష్టంగా ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు వెనకడుగు వేస్తుందని కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి ఉండాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల జనాభా లెక్కలు రాష్ట్ర ప్రభుత్వమే 56 శాతం ఉన్నారని అధికారికంగా తేల్చిన దరిమిలా బీసీ జనాభా ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయిం చాలని ఆయన డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద మూడు లక్షలకు బదులుగా 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటువెంకటేశ్వర్లు,ఎర్రబెల్లి దుర్గయ్య,కుమ్మరికుంట్ల సుధాకర్,దోనేటి శేఖర్ పాల్గొన్నారు.

# గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలి - జిట్టా నగేష్

**వనిపాకల,ఆరెగూడెం**

**గ్రామాలలో సిపిఎం ఆధ్వర్యంలో పోరుబాట**



**చిట్యాల మార్చి 12 (ప్రజా జ్యోతి) :**వనిపాకల గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ వ్యవస్థను పునరుద్దరించి,పేద ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు.చిట్యాల మండలం వనిపాకల,ఆరెగూడెం గ్రామాలలో బుధవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో జరిపే పోరు బాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.మురికి నీళ్ళు వెళ్ళడానికి తగిన స్థలం లేక, వ్యవసాయ భూముల రైతులు వారి పొలంలోకి మురుగు నీరు వెళ్లనీయకుండా అడ్డు చెప్పడంతో రెండు, మూడు సంవత్సరాలుగా ఎక్కడ ఉన్నా నీరు అక్కడే నిలిచి, దుర్గంధం, దుర్వాసన వస్తున్నా,పట్టించుకొనేనాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితి దళిత కాలనీలో ఎక్కువగా ఉన్నదని చెప్పారు.వెంటనే మురికి కాలువలు శుభ్రపరిచి, నీళ్ళు వెళ్ళడానికి తగిన చర్యలు సంబంధిత అధికారులు చేపట్టక పోతే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గుడిసె లక్ష్మీనారాయణ, లడే రాములు, కార్యదర్శి గునగంటి కృష్ణయ్య, మురాల అంజయ్య సాపిడి ఆంజనేయులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు మేడి నర్సింహా, వెంకన్న,సంజీవ, నడింపల్లి సత్తయ్య,సహదేవ్, ఉపేందర్,యాదయ్య, రాంబాబు, లక్ష్మి, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టికల్ 377 రూల్ పైన పార్లమెంట్లో ప్రసంగించిన

# భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



రామన్నపేట మార్చి 12 ప్రజా జ్యోతి:రామన్నపేట రైల్వే స్టేషన్లో 12733/12734-నారాయణాద్రి ఎక్స్ప్రెస్ అనే 6 రైళ్లకు తిరుపతి నుండి లింగంపల్లి (అప్-డౌన్) వరకు రైళ్లకు హాల్ట్ అందించాల్సిన అవసరం ఉంది. 12703/12704-ఫలక్నుమా ఎక్స్ప్రెస్ సికింద్రాబాద్ నుండి హౌరా (అప్-డౌన్)67775/67776-కాచిగూడ మిర్యాలగూడ (డెమో) లోకల్ కాచిగూడ నుండి మిర్యాలగూడ వరకు (స్థానిక అప్-డౌన్) 12604/12603-చెన్నై ఎక్స్ప్రెస్ సికింద్రాబాద్ నుండి చెన్నైకి (అప్ డౌన్) 17230/17229-శబరి ఎక్స్ప్రెస్ సికిందరాబాద్ నుండి త్రివేంద్రం (అప్-డౌన్)

17625/17626-డెల్టా ఎక్స్ప్రెస్ కాచిగూడ నుండి రేపల్లె (అప్ డౌన్) గుండా వెళుతుంది, ఇది నా భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఉన్న దక్షిణ మధ్య రైల్వే పరిధిలోకి వస్తుంది. రామన్నపేట్ మండలం (%నా%) 50,000 కంటే ఎక్కువ జనాభాను కలిగి ఉంది మరియు రామన్నపేట్ పట్టణం సమీపంలోని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయం భక్తులను ఆకర్షిస్తుంది మరియు ప్రభుత్వాన్ని కలిగి ఉంది. డిగ్రీ కళాశాల, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, సబ్ కోర్ట్ మరియు అన్ని ఇతర పబ్లిక్ సర్వీసెస్ డిపార్ట్మెంట్లు మరియు చాలా మంది ప్రజలు ఉద్యోగం, విద్య, వైద్య చికిత్స మరియు ఇతర చిన్న వ్యాపార కార్యకలాపాల కోసం ప్రతిరోజూ హైదరాబాద్ నగరానికి ప్రయాణిస్తుంటారు మరియు హైదరాబాద్ నగర అద్దెలు మరియు జీవన వ్యయాన్ని భరించలేకపోతున్నారు. రామన్నపేట నుంచి హైదరాబాద్కు నేరుగా రోడ్డు రవాణా సౌకర్యం లేదు. కోవిడ్-19 మహమ్మారి పరిస్థితి కారణంగా, పైన పేర్కొన్న రైళ్లు ఆపివేయబడ్డాయి మరియు పైన పేర్కొన్న రైలు హాల్టులు లేనందున స్థానిక ప్రజలు చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారు. రైల్వే మంత్రి , దయచేసి ఈ విషయంలో జోక్యం చేసుకొని ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను.

# ఆపదలో ఉన్నవారికి లయన్స్ సేవలు



హాలియా,మార్చి12(ప్రజా జ్యోతి):ఆపదలో సహాయ పడేందుకు లయన్స్ క్లబ్ లు ప్రపంచవ్యాప్తంగా సేవలు పనిచేస్తున్నాయని ఎక్స్ చైర్పర్సన్ లు రేపాల మదన్ మోహన్,కోడే సతీష్ కుమార్ లు అన్నారు.మంగళవారం రాత్రి లైన్స్ క్లబ్ ఆఫ్ హాలియా నూతన అధ్యక్షుడిగా వీరమళ్ళ శ్రీనివాస్, కార్యదర్శిగా సక్రనాయక్, కోశాధికారిగా రిమ్మలపూడి రామకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ లు సేవే లక్ష్యంతో పనిచేస్తున్నాయని అన్నారు.హాలియా లయన్స్ క్లబ్ పరిసర ప్రాంతాలలో ఉన్నవారికి సేవలందిస్తానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని వారు తెలిపారు.నిరుపేదలకు అవసరమైన ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని,సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అదేవిధంగా ఐ డొనేషన్ గురించి ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు.ఈ సందర్భంగా మదన్ మోహన్ డయాబెటిక్, స్పోర్ట్స్ కిట్లను లయన్ క్లబ్ కు అందజేశారు.అనంతరం నూతనంగా ఏర్పడిన కార్యవర్గాన్ని శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వీరమళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ హాలియా లయన్స్ క్లబ్ ద్వారా నిరుపేదలకు అవసరమైన సేవలను అందించేందుకు సిద్ధంగా ఉంటున్నారు.కార్యక్రమంలో లయన్ సభ్యులు చిట్టిప్రోలు యాదగిరి, మేడేపల్లి మోహన్ రావు,యడవల్లి నరేందర్ రెడ్డి,తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మండడి రామ దుర్గారెడ్డి పేలపూడి బాలకృష్ణ, నులక వెంకట్ రెడ్డి,వీరమల్ల కృష్ణయ్య,తరి రాము,గుండా కృష్ణమూర్తి,రేపాల వెంకన్న చెన్ను వెంకటరెడ్డి,రవీందర్ రెడ్డి, కుక్కడపు రమేష్,మజహర్ మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# టోల్ పన్ను నుంచి స్థానికులను మినహాయించాలి

**'మట్టిమనిషి 'వేనేపల్లి**



**మిర్యాలగూడ, మార్చి 12,( ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ మండల పరిధిలోని ఆలగడప వద్ద కోదాడ - జడ్చర్ల రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన టోల్ గేట్ వద్ద స్థానికుల వాహనా లకు టోల్ పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని మట్టి మనిషి వేనేపల్లి పాండు రంగారావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానికులతో కలిసి ఆలగడపలో ఏర్పాటు చేసిన సమావేశంలోమాట్లాడారు. హై వే నిబంధనల మేరకు టోల్ గేట్ ఏర్పాటు చేసిన ప్రదేశం నుంచి 20 కిలోమీటర్ల పరిధిలోని వాహన దారులకు ఉచిత ప్రవేశం కల్పించాలని ఉందన్నారు. నిబంధనలు అమలు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలివ్వడం తో పాటు వాటి అమలుకి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవ చూపాలన్నారు. నెలరోజులుగా అక్రమంగా వసూళ్లు చేస్తున్నా స్థానిక నాయకులు పట్టించుకో వడం లేదని, 20 కి.మీ పరిధిలోని వాహన యజమానులు స్పందించి స్థానిక ప్రజాప్రతినిధుల మీద వత్తిడి తేవాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో జనార్దనరావు,లక్ష్మీనారాయణ, రామకృష్ణ, శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామివారికి లక్ష పుష్పార్చన




**భూదాన్ పోచంపల్లి, మార్చి 12 (ప్రజాజ్యోతి):**పట్టణ కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం రోజున ఆలయ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ దేవస్థానంలో నుండి పుష్పాలను తీసుకొని ఊరేగింపుగా లక్ష్మీ నారాయణ దేవాలయం వద్దకు తీసుకెళ్లి స్వామివారికి ఘనంగా అభిషేకం లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అంకం వినోద్ తడక గౌరీ శంకర్ ధర్మకర్తలు మోటె మహేష్ కుసుమ వెంకటేశం చేరాల సుధీర్ కుమార్ గోశిక శివకుమార్ వేశాల మురళి జినుకల కుమార్ కూరపాటి బాబు మూషం శ్రీను సకినాల నాగయ్య చెరుకు శ్రీకాంత్ గౌడ్ గుణిగంటి సుభాష్ గౌడ్ బోడ సత్యనారాయణ పెద్దల ముత్యాలు చేరాల శ్రీకాంత్ సైదుగాని రాములు కోట మహేందర్ రెడ్డి బత్తుల బాలాజీ చేరాల మహేందర్ పొనమోని కావ్య శెట్టి మణికుమార్ వంగూరి బాలకృష్ణ జినుకల శ్రీకాంత్ పాపని ముత్యాలు మహిళల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బి ఆర్ ఎస్ పార్టీ యాదాద్రి జిల్లా నాయకుల జన్మదిన వేడుకలు



**భువనగిరి,మార్చ్ 12(ప్రజాజ్యోతి):** భువనగిరి పట్టణం లోని గెస్ట్ హౌస్ లో యాదాద్రి భువనగిరి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు శేక్ మజహర్ (బబ్లు)ఎండీ నయీమ్ జన్మదిన వేడుకలను పట్టణ అధ్యక్ష కార్యదర్శిఏవి కిరణ్,రచ్చ శ్రీనివాస్ రెడ్డి మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ యాదాద్రి జిల్లా మైనారిటీ నాయకులు శేక్ మజహర్ మరియు ఎండీ నయీమ్,నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో సుఖ, సంతోషాలతో సదా వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా దీవించారు.అలాగే పార్టీ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మాట్లాడుతూ పార్టీ లో ఎల్లప్పుడూ మైనారిటీ మరియు ప్రజల సమస్యల పై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజా సమస్యలే పరమావధిగామాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సారథ్యంలో ముందుకు సాగుతున్న మజహర్ నయీమ్ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ ఖాజా అజీమొద్దీన్,మాజీ షాదీఖానా చైర్మన్ ఎండీ ఇస్మాయిల్ మైనారిటీ నాయకులు అంజాద్,ఎండీ రహీం భువనగిరి పట్టణ యువజన విభాగం నాయకులు సయ్యద్ ఆమెర్,అమీర్ అలీ సుభాష్ ఎండీ సోహెల్,ఎండీ తౌసిఫ్మొత్కుపల్లి సైదులు,ఎండీ జీషన్,శ్రీనివాస్,వాసం బాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డిప్యూటేషన్లను రద్దు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ మార్చి 12(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇతర ప్రాంతాలలో డిప్యూటేషన్ లో ఉన్న వారి డిప్యూటేషన్లను రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కు తెలిపారు. నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రి ,ప్రభుత్వ వైద్య కళాశాలపై జిల్లా కలెక్టర్ బుధవారం తన ఛాంబర్లో రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు డాక్టర్ శివరాం ప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షించారు. డిప్యుటేషన్ల రద్దు తో పాటు, ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకిగాను అవుట్ సోర్సింగ్ పద్ధతిన నియమించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డి ఎం ఈకి వివరించారు. అంతేగాక ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాల సిబ్బందిని పెంచడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఈ పోస్టుల భర్తీకి సాధ్యమైనంత త్వరగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,ప్రభుత్వ ప్రధానాస్పత్రి సూపరింటెండెంట్ అరుణకుమారి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి, డి సి హెచ్ ఎస్ మాతృనాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## రాజ్యాంగపరంగా మహిళలకు కల్పించిన హక్కులను అమలు జరిపించుకోవడం కోసం ఉద్యమించాలి

**-ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ**



**భువనగిరి, మార్చ్ 12(ప్రజాజ్యోతి):** ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఐద్వా ఫౌండేషన్ డే సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీలో జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 1981 మార్చి 12 న మద్రాస్ లో జరిగిన మొదటి మహాసభ తో అఖిలభారత స్థాయి రూపం తీసుకుని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఏర్పడింది. ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీ విముక్తి నినాదాలుగా అప్పటినుంచి పని చేస్తూ వచ్చింది. ఐద్వా దేశవ్యాప్తంగా పట్టణాల్లోనూ, గ్రామాల్లోనూ ఉన్న సాధారణ మహిళల్ని సమీకరించి మహిళల సమస్యల పరిష్కారం కోసం ఒక బలమైన మహిళ ఉద్యమాన్ని నిర్మించడం కర్తవ్యం గా పెట్టుకుంది. స్త్రీ పురుషుల అసమానత్వాన్ని తొలగించడం కోసం, అట్లాగే ప్రజాస్వామ్యం సమాన హక్కుల కోసం సమాజంలో ఉన్న అన్ని రకాల అనిచివేతలని తొలగించడం కోసం ఈ సంఘం పనిచేస్తుందని అన్నారు. చట్టపరంగా,రాజ్యాంగపరంగా స్త్రీలకు కల్పించిన హక్కులను అమలు జరిపించడం కోసం మనం ఉద్యమించాలని అన్నారు.వరకట్నం, బాల్య వివాహాలు, బహు భార్యత్వం వంటి దురాచారాలను రూపుమాపడం కోసం పనిచేయాలని అంటరా నితత్వం,కుల తత్వం, మూఢనమ్మకాలు వంటి వాటి నుంచి మహిళ లుగా రైతులుగా,వ్యవసాయ కార్మికులుగా ఉన్నారని కాబట్టి వ్యవసాయ కార్మికుల రైతుల హక్కుల కోసం ఉద్యమాలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి,జిల్లా కమిటీ సభ్యురాలు మాయరాని, టౌన్ కమిటీ సభ్యురాలు అంబటి లలిత,సునీత,మంజుల పావని,అలివేలు, లక్ష్మి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చైతన్యానికే స్వయం పరిపాలన



**చిట్యాల మార్చి 12(ప్రజా జ్యోతి):** విద్యార్థులను చైతన్యవంతులను చేసేందుకే స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆపాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార్ పేర్కొన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని విద్యార్థులు బుధవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఒకరోజు అధికారులు, రాజకీయ నాయకులు, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులుగా తమ పాత్రను చక్కగా పోషించి మెప్పించారు. ప్రిన్సిపాల్ గా కొండ విన్ని, వైస్ ప్రిన్సిపాల్ గా బోగ ఆనంది, జిల్లా పాలనాధికారిగా మెట్టు వర్షిత, విద్యాశాఖ మంత్రిగా రుద్రారపు శివసాయి, జడ్పీ చైర్మన్ గా కొండ విశ్వసాయి, జిల్లా విద్యాధికారిగా ఆకుల శ్రీనాథ్, జిల్లా ఉప విద్యాధికారిగా ఆవుల మత్స్యగిరి, మండల విద్యాధికారిగా మెట్టు యశ్వంత్ తమ విధులను నిర్వర్తించి పాఠశాల, తరగతుల నిర్వహణను పర్యవేక్షించారు. తమకు చదువు చెప్పిన టీచర్ల ముందే ఉపాధ్యాయ అవతారం ఎత్తారు. ఉపాధ్యాయులు వారిలోని ప్రతిభ నైపుణ్యాలను, వెలికి తీశారు. రాజకీయ నేతల పాత్రలో ఉన్న విద్యార్థులు ప్రత్యేక వాహనాలలో పాఠశాలకు చేరుకున్నారు. విద్యారంగ సమస్యలపై విద్యార్థులు ఆ శాఖ మంత్రిని అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అపాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో మనోవికాసానికి, నాయకత్వ లక్షణాలు పెంపొందడానికి ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం పెద్దబాలశిక్ష పుస్తకాలు, నిఘంటువులను బహుమతులుగా అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల వేణు, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘం బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేద్దాం

**సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు**



**తుంగతుర్తి, మార్చి 12,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి రైతు సేవా సహకార సొసైటీని ఆర్థికంగా మరింత బలోపేతం చేయడానికి పాలకవర్గం సహకారంతో కలిసి కృషి ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో బుధవారం సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అధ్యక్షతన పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత మూడు మాసాలుగా జనవరి నుండి మార్చి 11 వరకు నిర్వహించిన లావాదేవీలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. రైతు సేవా సహకార సంఘం మహా జనసభను ఈ నెల 29న నిర్వహించాలని తీర్మానం చేసినట్లు చెప్పారు. తుంగతుర్తి సొసైటీలో 844 బస్తాల యూరియా అందుబాటులో ఉందని సొసైటీ పరిధిలోని రైతులందరూ యూరియా కావలసినవారు తీసుకు వెళ్లవలసిందిగా రైతులను కోరారు. గత ఐదు సంవత్సరాలుగా రైతు సేవా సహకార సంఘాన్ని సొసైటీ పాలకవర్గం తో పాటు సొసైటీ సిబ్బంది కలిసికట్టుగా లాభాల బాటలు నడిపించినందుకు సొసైటీ సిబ్బందిని అభినందించారు. పాలకవర్గం పదవీ కాలాన్ని ఆరు నెలలు పొడిగించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర మంత్రివర్గానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి వందనపు వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు మోడెం శ్రీలత, యాదగిరి, రామచంద్రు, మల్లయ్య,మజీదు, భిక్షంరెడ్డి, రామనరసమ్మ, ఈదయ్య, యాకయ్య, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్థిక సమస్యలతో యువకుడు ఆత్మహత్య



**చిట్యాల మార్చి 12 ప్రజా జ్యోతి:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన అలకుంట్ల రాజు అనే యువకుడు ఆర్థిక సమస్యల కారణంగా ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. వడ్డెర పని చేసుకునే రాజు గత కొద్ది రోజులుగా కుటుంబంలో ఆర్థిక సమస్యల తో ఇబ్బంది పడుతూ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయంతో స్వగ్రామంలోనీ ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. మృతుని భార్య ఆలకుంట్ల సద్గుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ ధర్మ తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం.

# మిర్యాలగూడ విద్యుత్ డి ఇ గా బాధ్యతలు చేపట్టిన ఎం. శ్రీనివాస చారి



**మిర్యాలగూడ, మార్చి 12,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ గా ఎం.శ్రీనివాస చారి బుధవారం బాధ్యతలు చేపట్టారు. సిబ్బంది మర్యాదపూర్వకంగా ఆయనకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ఎలాంటి విద్యుత్తు అంతరాయం తలెత్తకుండా తన వంతు చర్యలు చేపడతానని అన్నారు. 1996లో విద్యుత్ శాఖలో హైదరాబాదులో2007 వరకు పనిచేశానని విద్యాభ్యాసం మొత్తం హైదరాబాదులోనే జరిగిందని ఎ.ఈ,ఏడిగా పనిచేశానని, 2010లో నాలుగు సంవత్సరాలు జహీరాబాద్ రూరల్ లో గద్వేల్ డీఈ ఆపరేషన్ గా 2015లో డి ఈ టెక్నికల్ లో పనిచేసినట్లు తెలిపారు. అనంతరం భువనగిరి నుండి ఎస్పీ ఆఫీస్ డి టెక్నికల్ డిపార్ట్మెంట్లో పనిచేసి ప్రస్తుతం మిర్యాలగూడ చార్జి తీసుకున్నట్లుఆయన తెలిపారు. మిర్యాలగూడలో రైతులు విదుకోసం దరఖాస్తుచేసుకున్నటటువంటి ట్రాన్స్ఫార్మర్ల కోసం అందరికీ వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని మిర్యాలగూడ డివిజన్ పరిధిలో 11 కెవి,33 కెవి,18 పి.టి.ఆర్ ట్రాన్స్ఫార్మర్లు కావాలని పేర్కొనగా అందులో కొన్ని మాత్రమే సాంక్షన్ అయినట్లు వారు తెలిపారు.

# గ్రామానికి బస్, బ్రిడ్జి సౌకర్యం కల్పించాలి

## - సిపిఎం మండల కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి

**భూదాన్‌పోచంపల్లి,12 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని మెహర్ నగర్ నుండి పోచంపల్లికి వచ్చే దారిలో బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని అదేవిధంగా గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని మెహర్ నగర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అకాల వర్షాల కారణంగా నీటి ప్రవాహం ఎక్కువగా రావడం వల్ల రోడ్డు మొత్తం కొట్టుకుపోయే గ్రామానికి వెళ్లేందుకు వీలు లేకుండా మూసివంతం వద్ద రోడ్డు మొత్తం కొట్టుకుపోయిందని గ్రామా ప్రజలకు వెళ్లేందుకు చిన్నేరు మీదుగా గ్రామానికి వెళ్లేందుకు వీలులేదని దానివల్ల గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ సుమారు పది కిలోమీటర్లు తిరిగి గ్రామానికి వెళ్ళవలసి




వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. అలాగే సంబంధిత అధికారులు స్పందించి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు శాఖ కార్యదర్శి కోటా అశోక్ నాయకులు కోట రమేషు బుగ్గ లక్ష్మయ్య వడ్డే పల్లి యాదగిరి కోట బిక్షపతి భూపాలు నరసింహా రాములు రైతులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మఠంపల్లి మార్చి 12 ప్రజా జ్యోతి :** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాల రోడ్లకు మహర్ధశ సంతరించుకుందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి అన్నారు. మఠంపల్లి మండల కేంద్రంలో వివిధ వార్డులలో ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో గ్రామంలో 25 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను బుధవారం ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అభివృద్ధి అంటే ఉత్తమ్ అని గ్రామంలో మునుపెన్నడూ జరగని అభివృద్ధి ఇప్పుడు మంత్రి హయంలో జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గాదె లుర్దు మర్రెడ్డి,కొత్తపల్లి కృపానందాం,వల్లపు దాస్ మహేష్ గౌడ్,హనుమంత్ గౌడ్,కర్న్ వెంకటేశ్వర్లు,కొత్తపల్లి శౌరి,కటికలనర్సయ్య, దైద రాయులు,గోపు ఆనంద్ రెడ్డి,తిరుమల రెడ్డి బాలారెడ్డి,మల్లె బోయిన గోపయ్య ,కంటు లక్ష్మయ్య బషం వీరబాబు,యర్ర మల్ల హుస్సేన్,తవిడ బో యిన కృష్ణ,బొమనాగేశ్వర్ రావు,సత్యనారాయణ,సుబ్బారావు,పుల్లయ్య శాస్త్రి,నండిపాటి రవి,కంటూ కోటయ్య,చింతల గురవయ్య, చింతల వీరబాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్రాగునీటి ఎద్దడి నివారించాలి

## - చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి




**భూదాన్ పోచంపల్లి, మార్చి 12 (ప్రజాజ్యోతి):** వేసవికాలంను దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు కృషి చేయాలని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలతో మండల ప్రత్యేక అధికారి సి. రమణి ఆధ్వర్యంలో త్రాగు నీరు, రాబోయే వేసవికాలంలో త్రాగునీటి అవసరాలకు సంబంధించి, ఇందిరమ్మ ఇండ్ల పథకము, ఉపాధి హామీ పనులు, ఎల్.ఆర్.ఎస్ లకు సంబందించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి పాల్గొని గ్రామపంచాయతీల వారిగా త్రాగు నీటి లభ్యత, అవసరాలకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్. భాస్కర్ ఇంచార్జి తహసీల్దార్ నాగేశ్వర్ రావు వివిధ శాఖల అధికారులు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు,మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సాంకేతిక, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలు కోసం పక్కా ప్రణాళికలు రూపొందించాలి

## అదనపు కలెక్టర్ జి. శ్రీనివాస్

**నల్గొండ మార్చి 12(ప్రజాజ్యోతి ప్రతినిధి):** నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలు కోసం పక్కా ప్రణాళికలు రూపొందించాలని అదనపు కలెక్టర్ జి. శ్రీనివాస్ అధికారులకు సూచించారు. స్కిల్ ఆక్విజషన్ నాలెడ్జ్ అవేర్నెస్ ఫర్ లైవ్లీ హుడ్ ప్రమోషన్ సంకల్ప్ కార్యక్రమం పై జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో కలెక్టరేట్ లో బుధవారం నిర్వహించిన సమీక్ష లో ఆయన మాట్లాడారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా నైపుణ్య అభివృద్ధి స్కిల్ డెవలప్మెంట్ కింద చేపట్టి కార్యక్రమాలను సమన్వయం తో నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం ట్రెండ్ డిమాండ్ ప్రకారం అవసరమైన కోర్సుల్లో యువతకు శిక్షణ అందించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు .ఈ సమావేశంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎన్. పద్మ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకై స్ట్రెంత్ ఫౌండేషన్ నిర్మాణం




**రామన్నపేట 12. ప్రజా జ్యోతి:** ప్రజా సేవకై స్ట్రెంత్ ఫౌండేషన్ ను నిర్మితమైందని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యర్ర నరేష్ అన్నారు. బుధవారం హైదరాబాద్ లో యూసుఫ్ గూడా ఫస్ట్ బెటాలియన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ నోముల నర్సయ్య కార్యాలయం లో స్ట్రెంత్ ఫౌండేషన్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్ట్రెంత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు యర్ర నరేష్ మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సేవ చేయాలన్న తపనతో స్ట్రెంత్ ఫౌండేషన్ ని స్థాపించడం జరిగిందన్నారు. సేవ చేయడానికి తమ సంస్థ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందన్నారు. శోభనాద్రిపురం చుట్టు పక్కల ప్రాంతంలోని విద్యార్థులకు, నిరుపేదలకు అన్ని విధాలుగా అండగా నిలవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్ట్రెంత్ ఫౌండేషన్ జాయింట్ సెక్రెటరీ జంగిలి నాగరాజు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




**మునగాల మార్చి 12 ప్రజా జ్యోతి):-** మునగాల మండల పరిధిలోని పాత ముకుందాపురం గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు బుధవారం స్వపరిపాలనా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయు ల వేషధారణ లో పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. డీఈఓ, ఎంఈ ఓ, ్యాయులుగా పాఠాలను బోధించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే కష్ట పడి ఉన్నత విద్య లు అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రామ్మూర్తి,సిఆర్పి కమల్ల కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు సత్తురి బిక్షం, ఉపాధ్యాయులు శ్రీరామ్, నాగార్జున, రవి,విద్యార్థులు పాల్గొన్నారు.